
# ...And a High Cloud Ring of Mystery




Hovering like a giant's smoke ring, a great cloud appeared at sunset over Flagstaff, Ariz. last Feb. 28 and set off a continuing scientific mystery. Watchers struck by the cloud's odd shape and huge size, took pictures, like these four, at different times and from widely scattered locations in the state. Dr. James McDonald, a meteorologist at the Institute of Atmospheric Physics in Tucson, has been accumulating the pictures. Using them as the basis for trigonometric calculation, he has made a startling discovery that the cloud was at least 26 miles high and 30 miles across. "It was higher and bigger," he says, "than a cloud should be." The circle was too high to be made by a jet plane, and so far as Dr. McDonald can determine, there were no rockets, rocket planes or bombs being tested nearby that day. He hopes anyone else with pictures will lend them to him for he would like some more clues about the cloud. 26 miles up - no water droplets exist at that height to make a cloud.



5:10 P.M., N.E. OF PRESCOTT



6:15 P.M., N. OF PHOENIX




6:30 P.M., W.N.W. OF WINSLOW




కల్వరి ప్రింటర్స్, రాధిక టాకీస్ దగ్గర, వరంగల్. 9908863631

# *The Stature of ...*
# ***Perfect Man...***



# పరిపూర్ణ మానవుని యొక్క నిజ స్వరూపము









లార్డ్ జీసస్ క్రైస్ట్

# పరిపూర్ణ మానవుని యొక్క నిజ స్వరూపము

పరిశుద్ధ గ్రంథ విశ్వాసులారా, దేవుడు మిమ్మును దీవించును గాక, మనము ఆయనను మన పూర్ణహృదయముతో ప్రేమించుచున్నాము, ఎందుకంటే మొదటగా మనలను ప్రేమించెను. ఒకవేళ మనము ఈ సమయానికి ఇవ్వబడిన వర్తమానం వినియుండకపోతే, మనం ఎక్కడ ఉండేవారం? అప్పుడు మనం సంఘశాఖలకు చెందినవారంగా ఉండి, భక్తిపరులుగా ఉండి, దేవున్ని ప్రేమించి, మరియు నమ్మకంగా ఆయనను ఆరాధించేవారం. కాని ఇవ్వన్ని విశ్వాసం లేకుండా చేసేవారం, అప్పుడు మనం చేసేది అంతా వ్యర్థమే.

దీనికి మీరు “ఆమెన్” చెప్పగలుగుతారా?

మనం ఇప్పుడు లేఖనాన్ని చూద్దాం!

1కొరింథి 10:1-12 - “సహోదరులారా ఈ సంగతి మీకు తెలియకుండుట నాకిష్టము లేదు, అదేదనగా, మన పితరులందరు మేఘము క్రిందనుండిరి, వారందరు సముద్రములో నడిచిపోయిరి. అందరును మోషేను బట్టి మేఘములోను సముద్రములోను బాప్తీస్మము పొందిరి. అందరు ఆత్మ సంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి, అందరూ ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా, తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి; ఆ బండ క్రీస్తే. అయితే వారిలో ఎక్కుమంది దేవునికిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి”.

వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి. జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి, ఆడుటకులేచిరి అని వ్రాయబడినట్లు వారిలో కొందరివలె మీరు విగ్రహారాధికులై యుండకుడి మరియు వారివలె మనము వ్యభిచరించక యుందము; వారిలో కొందరు వ్యభిచరించినందున ఒక్క దినముననే యిరువది



మూడువేల మంది కూలిరి. మనము ప్రభువును శోధింపకయుందము, వారిలో కొందరు శోధించి సర్పములవలన నశించిరి.

(సంఖ్యాకాండం 21:6) - “మీరు సణుగకుడి, వారిలో కొందరు సణిగి సంహారకుని చేత నశించిరి”. (సంఖ్యాకాండం 16:41-49)

“ఈ అనుభవము లేక సంగతులు ఇశ్రాయేలీయులకు ముందు హెచ్చరికగా జరిగాయి మరియు కాలాల యొక్క అంతం వచ్చాయని ముందుగా ఒక పాఠంలా మనకొరకు వ్రాయబడినాయి. ఏ వ్యక్తి అయిన నేను బలంగా, స్థిరంగా నిలబడ్డాను అని అనుకోవచ్చు, కాని ఆ వ్యక్తి జాగ్రత్తగా లేక తనను తాను సరిచేసుకోకపోతే ఎప్పుడన్న పడిపోయే అవకాశం ఉంటుంది. మోషేకు హెచ్చరిక వచ్చింది, అది ఏమిటంటే - “కొండపై నీకు చూపబడిన క్రమంలో కార్యాలు జరగాలి”.

ఇశ్రాయేలీయుల కొరకు దేవుడు సిద్ధపరచిన ఆ మన్నాయే, బయలు పరచబడిన వాక్యానికి మాదిరిగా మరియు మన ఆత్మకు జీవమును ఇచ్చే దానిగా ఉంది.

ఇశ్రాయేలీయులను వెంబడించిన ఆ బండే, క్రీస్తుగా రూపాంతరం చెందిన వాక్యం అయిఉన్నది, ఏ విధంగా అయితే, ఆ బండను కొట్టిన తర్వాత దానినుంచి జీవజలములు వచ్చాయో, అదేవిధంగా క్రీస్తు, నిత్యజీవం కొరకు తన ఆత్మద్వారా జీవజలములను తీసుకువచ్చారు. ఎప్పుడైతే, మోషే ఆ బండను రెండవమారు బలంగా కొట్టారో, ఆ రెండవ మారు కొట్టడం ద్వారా ఆయనలో కావలిసినంత వాక్యం లేదని సూచిస్తుంది, దీనిద్వారా మోషే కనానులో అడుగు పెట్టకుండా మరణించారు, మరియు విశ్వాసం లేకుండ క్రియలను బట్టి, సహజ సంఘం దేవుని కుమారున్ని సిలువవేసిన వారు అవుతారు, మరియు వాళ్ళు తీర్పులోనికి వస్తారు, కాని క్రీస్తు యొక్క అంత్యకాల వధువు వాక్యం పలుకగా, దేవుడు మనలను ఆయన యొక్క కుమారులనుగా చేసుకుంటారు, మరియు

మనలను ఆయన యొక్క నిత్యరాజ్యమైన ఆ వెయ్యేండ్ల పరిపాలనలో తీసుకువెళ్తారు, అక్కడ మనకు మరణమే ఉండదు.

ఇశ్రాయేలు, దేవుని దాసుల దేశంగా ఉంది, మరియు దేవుని పిల్లలు ఆత్మీయ ఇశ్రాయేలుగా ఉన్నారు. మనము ఇశ్రాయేలు యొక్క సింహాసములో సమాన హక్కుదారులుగా ఉన్నాము, మనము ఆయన ద్వారా ఎన్నిక చేయబడిన జనంగా ఉండి, పూర్తిగా క్రీస్తు కొరకు విభాగింపబడిన దేవుని యొక్క వాక్యంగా ఉన్నాము. ఏ విధంగా అయితే ఇశ్రాయేలీయులు, ఐగుప్తునుంచి గొప్ప జనంగా బయటికి వచ్చారో, అదేవిధంగా మనం సంఘశాఖల్లో ఉండే ఐగుప్తు మాదిరి విశ్వాసులు, మరియు విశ్వాసుల్లాగా నటించేవారు మరియు అవిశ్వాసుల నుంచి వేరుచేయబడ్డాం. అపవాది ఒక వ్యక్తిని తీసుకుంటాడు, కాని అతని ఆత్మను కాదు, మరియు దేవుడు ఒక వ్యక్తినే తీసుకుంటారు, కాని అతని ఆత్మను కాదు, ఎందుకంటే, అవే ఆత్మలు మరియొక ఆత్మను అభిషేకిస్తాయి, మరియు ఆత్మలు ఎన్నటికి మరణించవు. ఈ విధంగా పాత నిబంధన, కొత్తనిబంధనకు ఒక మాదిరిగా మరియు ఛాయగా ఉండి, రాబోవు దినములలో జరుగబోయే సంగతులను తెలియపరుస్తుంది.

ఒకవేళ నేను నా చేతిని వెలుతురు లేదా కాంతి ముందు పెట్టాననుకోండి, అప్పుడు నాయొక్క చేతి నీడ పడుతుంది. ఒకవేళ అక్కడ చేయ్యేలేదనుకోండి, అక్కడ నీడ ఉండదు. నీడ ఒక ఛాయాచిత్రం కాదు, కాని ఆ వెలుతురు, చేతికి ఇంకా దగ్గరకు వస్తుంటే, నీడ ఇంకా స్పష్టంగా పడుతుంది. ఎప్పుడైతే, నా అసలు చెయ్యి కళ్ళకు కనిపిస్తుందో, అప్పటివరకు మీరు మీ యొక్క నీడనుబట్టియే గుర్తించబడతారు. ఇది మీయొక్క "విశ్వాసంగా" గుర్తిస్తుంది. ఇది ఏమిటంటే బయలుపరచబడిన దేవుని వాక్యప్రత్యక్షతగా ఉన్నది. లేఖనాలు ఈ విధంగా ఎందుకు వ్రాయబడినాయంటే, దేవుని చేత ఏర్పర్చబడినవారు ఎవరైతే ఆయన యొక్క వాక్యపు వాగ్దానం కొరకు ఎదురుచూస్తున్నారో, ఆ వాక్యం నెరవేర్చబడి "యెహోవా సెలవిచ్చుచున్నాడు"కు ఒక ఛాయగా లేక నీడగా ఉండి, ఏ మనుష్య



ఆలోచనల ద్వారా మోసపరచబడకుండా ఉంటారు.

చాలామంది లవోదికయ సంఘశాఖల నుంచి బయటకు వచ్చారు. మరియు ప్రభువైన యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందారు. మరియు నూతన నిబంధనలో కేవలం, ఆ ఒక్క నీటి బాప్తీస్మము ఆజ్ఞాపించబడింది. వాళు ్ళ శుద్ధీకరించబడ్డారు. దేవుడు ఇంకా అద్భుతరీతిలో పనిచేయడం వాళ్ళు చూసారు. మరియు "లేఖ" ద్వారా వాళ్ళు పరలోకవరములను మరియు రాబోవు మంచి సంగతులను కూడా రుచి చూసారు, కాని ఇశ్రాయేలీయుల మాదిరిగా వాళ్ళు ఆత్మీయ వనములో మృత్యువు కోసం తిరుగులాడుచున్నారు, ఎందుకంటే వాళు ్ళ సంఘశాఖల నుంచి బయటకు వచ్చినా, వాళ్ళు వర్తమానం యొక్క ప్రత్యక్షత ద్వారా ఆయనలోనికి ప్రవేశించలేకపోయారు.

ఇది మనం ఒక హెచ్చరికగా తీసుకుందాం. దేవుడు ఎప్పుడు ఒక వ్యక్తిలో ఉండి పనిచేస్తారు. ఎందుకంటే మనం ప్రవక్త వర్తమానం "గద్దింపును" విన్నాము. మరియు బామిలోన్ నుంచి బయటకు రావడం ద్వారా మనం క్రీస్తులో ప్రవేశించాం అని స్పష్టంగా చెప్పలేం. బుద్ధిలేని కన్యకలు కూడా ఆయన "గద్దింపును" విన్నారు, సంఘశాఖల నుంచి బయటకు వచ్చారు, మరియు మనతో పాటు ఈ ఉదయమున ఆరాధనలో ఉన్నారు.

ఇక్కడ మూడు రకముల విశ్వాసులు ఈ గదిలో ఉన్నారు!

1) నిజమైన పరిశుద్ధులు, అవిశ్వాసులు మరియు విశ్వాసుల్లాగా నటించేవాళ్ళు.

మనము మనయొక్క సొంత రక్షణ కొరకు భయముతో మరియు వణుకుతో, పనిని కొనసాగించాలి మరియు "ఏ ఆత్మ అయితే క్రీస్తును మృతుల నుంచి లేపిందో, అదే ఆత్మ మీలో ఉంటే మన మర్త్య శరీరములను వాక్యం యొద్ద పరుగెత్తేలా చేస్తుంది".

మనం అందరం అతని జీవితం గురించి పరీక్షిస్తాం. ఒకవేళ మనం పరిశుద్ధ గ్రంథం, దేవుని వాక్యం మరియు విలియం బ్రెన్హాం ఆయన యొక్క

ప్రవక్త అని మనం నిజంగా నమ్మినట్లైతే మనం ఆయన ఆజ్ఞాపించినవి అన్ని విని, నమ్మి అన్ని వాటి ప్రకారంగా చేస్తాము. అది సరియే కదా? ఒకవేళ మనకు సరియైన ప్రత్యక్షత లేకున్నా గాని మనం వాటిని నమ్మి మరియు దేవుని వాక్యం ఏం చెపుతుందో, వాటిని పాటిస్తాం, ఎందుకంటే దేవుడే వాటి గురించి చెప్పాడు కాబట్టి. నమ్మికయుంచిన వానికి సమస్తమూ సాధ్యమూ... నమ్మకమైన మరియు ఖచ్చితమైన ప్రార్థన చేయాలి మరియు ఆయన మన హృదయాలకు కావలసిన ప్రత్యక్షత అందించడానికి తాళము తీసారు.

"ఏ ఆత్మ అయితే క్రీస్తును మృతులలో నుంచి లేపిందో అదే ఆత్మ మనలో ఉంటే, మనలను మన మర్త్యమైన శరీరములను వాక్యం యొద్దకు పరుగెత్తే లాగా చేస్తుంది". ఒకవేళ మన శరీరము మరియు ఆత్మ వాక్యమునకు లోబడకపోతే, అప్పుడు మనలో ఆయన ఆత్మ లేనట్టే మరియు ఆయన శరీరంలో ఒక భాగంగా లేనట్టే. అప్పుడు ఖచ్చితంగా మనం పడిపోయిన వారం అవుతాము. కాని మనం పశ్చాత్తాపపడి, మళ్ళీ తిరిగిలేచినట్లైతే, అప్పుడు దేవుడు మనల్ని ఏం చేయమని చెప్తాడో దానికి మనం లోబడతాం (రోమా 7:14-25).

యాకోబు 5:16 "మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి, మీరు స్వస్థత పొందునట్లు ఒకనికొరకు ఒకరు ప్రార్థన చేయుడు". "మనల్ని మనం జాగ్రత్తగా పరీక్షించుకోవాలని" పౌలు చెప్పారు. ప్రభు రాత్రి భోజనం గురించి ధ్యానించబోయే ముందు, మన జీవితాలను వాక్యంతో సరిచేసుకోవాలి., లేకపోతే మనం "దేవుని శరీరాన్ని" అవమానపరచడమో లేక నేరారోపణ చేసినవారము అవుతాము. సంఘశాఖల వారు ప్రభు బల్లను దేవునికి వాక్యానికి వ్యతిరేకంగా చేస్తున్నారు.

ఇదొక ప్రధాన సిద్ధాంతంగా ఉంది, కాని ఇది దేవుని వాక్యమైయున్నది. ప్రభు వాక్యముతో మీయొక్క జీవితములోని క్రియలను అన్నింటిని సరిచేసుకొని, మారుమనస్సు పొంది, పాపక్షమాపణ పొందుకొని ప్రభు బల్లను సమీపించండి.



ప్రభూ బల్లను సమీపించే ముందు మనము సహోదరుల పట్ల చేసిన తప్పిదములను క్షమాపణ కోరాలి. దేవుని యెదుట నీ హృదయము సరిగ్గా ఉండాలి. ఇది వ్యక్తిగతంగా నిజాయితీగా జరగాలి.

"కావున నీ బలిపీఠము నొద్ద అర్పణము అర్పించుచుండగా, నీమీద, నీ సహోదరునికి విరోధమేమైనను కలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చిన యెడల అక్కడ, బలిపీఠము యెదుటనే నీ అర్పణము విడిచిపెట్టి, మొదటవెళ్ళి నీ సహోదరునితో సమాధానపడుము. అటు తరువాత వచ్చి నీ అర్పణమును అర్పించుము (మత్తయి 5:23-24)

దేవుడు పరిశుద్ధుడు మరియు ఆయన తన వధువు కూడా పరిశుద్ధంగా ఉండాలని కోరుతున్నారు.

మనము పశ్చాత్తాపమైన మనస్సును కలిగి జీవించకపోతే మనం ఆయన వధువు కాలేము. దేవుడు తన బిడ్డలను వాక్యం యొక్క వధువుగా మొదటిస్థితిలో ఉండాలని కోరుకుంటున్నారు. "నేనుపరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధంగా ఉండాలి. ఇప్పుడు నా మాటను బట్టి మీరు పరిశుద్ధపరచబడ్డారు. దేవుడు తన వాక్యములో పరిపూర్ణుడై ఉన్నాడు, ఎప్పుడైతే నీవు పరిపూర్ణ వాక్యానుసారముగా జీవిస్తావో, అప్పుడే నీవు పరిశుద్ధమైన వధువుగా జీవిస్తావు.

ఒక వ్యక్తి దేవుని వాక్యకంచలోనుంచి తొలగిపోయినప్పుడు దానికి ఒక కారణం ఉంటుంది. ఒకవేళ అతను ఒక క్రైస్తవుడైతే, సాతాను అతన్ని చాలా శ్రమల్లోకి గురిచేస్తాడు. అప్పుడు అతను త్వరగా పాపక్షమాపణ చెంది, సంఘమునకు క్షమాపణ కోరుతాడు. ఒకవేళ ఆ వ్యక్తి పాపక్షమాపణ చెందకపోతే, దేవుడు తన జీవితాన్ని తీసుకుంటారు (కొరింథి 11:29-30). ఇక్కడ మీరు గ్రహించారా, అతను మనలో ఒకడు కాదు కాబట్టి మన నుండి దూరం అయిపోయాడు. ఇంకోమాటల్లో చెప్పాలంటే, అతని యొక్క మొదటి స్థితిలో మరియొక సారి నూతనంగా జన్మించలేదన్నట్టే.

దేవుని వాక్యం తన పిల్లల కోసం చాలా వాగ్దానములు కలిగిఉన్నాయి. ఆ వాగ్దానములు అందరికోసం కావు, కాని జగత్తు పునాది వేయబడకమునుపే దేవుని మహిమార్థమై, దేవుని చేత ఏర్పర్చబడిన తన పిల్లల కోసం వాళ్ళు పిలువబడ్డారు, నీతికరించబడ్డారు, మరియు ఎప్పుడో ఆయన ముందు మహిమ ఏర్పర్చబడ్డారు. ఈ వాగ్దానములు, ఆయన ఆత్మ ద్వారా బయలు పరచబడ్డాయి. యేసు అన్నారు – "మీరు నన్ను ఎన్నుకొనలేదు కాని నేనే మిమ్ములను ఎన్నుకున్నాను".

దేవుడు ఆత్మ ద్వారా ఆత్మీయ మానవున్ని హెచ్చరిస్తున్నారు, భౌతిక సంబంధమైన మనుష్యున్ని కాదు. దేవుని వాక్యం ద్వారా కాని లేక తీర్పుద్వారా కాని విషయాలు హెచ్చరించబడతాయి. ఆత్మీయ వరాలను మనము ఆశించాలి, కాని ప్రవచనావరం మరి ఎక్కువగా ఆశించాలి. లేక ఆత్మీయ వివేచన కూడా ఆశించాలి, ఇదే మన విశ్వాసం లేక వాక్యాన్ని అర్థం చేసుకున్నట్టుగా ఉంటుంది.

దేవుడ, క్రీస్తు వాక్యపు వధువుగా విశ్వాసం ద్వారా మహిమకరమైన తన గుణాతిశయములతో, తన సొంత జీవము ద్వారా (ZOE) తన వధువును నిర్మించుతున్నారు. దేవుడు మానవునికి తన యొక్క అధికారాన్ని అనుగ్రహించాడు. "మీరు భూమిపైన ఫలించి అభివృద్ధి పొంది, దాన్ని లోబర్చుకోండి" అని చెప్పారు. (ఆదికాండం 1:28) పురుషుడు దేవుని పోలికయు, మహిమయు అయి ఉన్నాడు (1 కొరింథి 11:7).

సజీవమైన దేవుని యొక్క గుడారము ఆయన సంచరించు స్థలము మరియు పరిపూర్ణ మానవుని యొక్క స్థితి.

(1కొరింథి 3:11-13) "వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది యేసుక్రీస్తే! ఎవడైనను ఈ పునాది మీద బంగారము, వెండి, వెలగల రాళ్ళు, కఱ్ఱ, గడ్డి, కొయ్యకాలు మొదలైన వాటితో కట్టిన యెడల వానివాని పని కనబడును, ఆ దినము దానిని తేటపరచును, అది అగ్ని చేత



బయలు పరచబడును మరియు వానివాని పనియెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును.

ఇప్పుడు మనం (2పేతురు 1:1-12) చదువుదాం యేసుక్రీస్తు దాసుడును, అపోస్తలుడైన సీమోను, పేతురు, మన దేవుని యొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్కయు రీతిని బట్టి, మా వలెనే అమూల్యమైన విశ్వాసము పొందినవారికి శుభమని చెప్పి వ్రాయునది.

ప్రభువైన యేసుక్రీస్తు ఈ శరీరమనే గుడారములో సంచరిస్తున్నాము. సముద్రంపై దోనెలో యేసుక్రీస్తు ప్రయాణం చేస్తున్నప్పుడు ఆయన దోనెలో నిద్రించారు. సముద్రంలో అలలు, గాలి, తుఫాను చెలరేగినప్పుడు ఆయన లేచి వాటిని గద్దించి నిమ్మళపరచెను. ఆయన నిద్రించినప్పుడు మానవునిగా ఉన్నాడు. సముద్రాన్ని, గాలిని తుఫానును గద్దించి లోపరచినప్పుడు ఆయన దేవునిగా ఉన్నాడు (1కోరింథి 1:10. ఎఫేసి 4:11-12).

మన గమ్యం ఏమిటి? మన దేవున్ని సంతృప్తి పరచుటకొరకై ఈ లోక ఆశలను వాటి నుంచి తప్పించబడిన వారమై దైవికి ప్రకృతిలో పాలిభాగస్తులమై ఉన్నాము. (1కొరింథి 7:34)

ఈ లోకమును మనం ఎట్లు జయించగలుగుతాం?

"ఈ హేతువు చేతనే మీ మట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై మీ విశ్వాసమందు సద్గుణము సద్గుమునందు జ్ఞానము, జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదరప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవ జ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను, నిష్ఫలులైనను కాకుండ చేయును. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి, గ్రుడ్డివాడును, దూరదృష్టిలేని వాడునగును.

అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు, అలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును.

దేవుని ఆత్మ లేక నూతనంగా జన్మించడం ఈ రెండు లేకపోతే మనం "సత్యంలోనికి నడిపించబడలేం మరియు రాబోవు దినములలో జరుగు సంగతులను మనం చూడలేం". (యోహాను 16:13). నూతనంగా జన్మించుట అనే దానికి గురుతు లేక రుజువు ఏమిటంటే - "అదే దైవికి ప్రకృతి" - క్రీస్తు యొక్క జీవితం మనలో ప్రస్తుత సత్యంగా రూపాంతరం చెందుటే. యేసుక్రీస్తు, ఈ రోజుల్లో ఏదైతే చేస్తానని వాగ్ధానం చేసాడో అది ఆయన చేస్తారు.

ఒక పరిశుద్ధుడు, సంపూర్ణ మానవుని యొక్క నిజ స్వరూపంలోకి ఎలా ఎదుగుతాడో, ఇక్కడ మనకు పేతురు బోధిస్తున్నారు మరియు పేతురు యొక్క కాలంలో, అపోస్తలులు దేవుని వాక్యమైన విత్తనాలు విత్తినప్పుడు, అవి మొక్కగా ఉండి, ఈ రోజుల్లో అవి ఫలభరితంగా మార్చబడి, కోత గురించి ఎదురు చూస్తున్నాయి. పరిశుద్ధ వాక్య అలంకరణతో దేవుని వధువు ఎత్తబడుటకు సిద్ధంగా ఉన్న ఫలభరితమైన దినములు.

ఈ ఉదయ కాలమున మనము తాళమైన ఆ విశ్వాసమును తీసికొని, మరియు దానిని తీసి, దేవుని యొక్క సజీవమైన పరిశుద్ధ గ్రంథంలా మనం మారాలి. వాళ్ళే దేవుని స్వరూపంలో ఉండే సద్గుణం గల క్రైస్తవులు గుర్తుంచుకోండి. పరిశుద్ధ గ్రంథం దేవుని గురించి వ్రాయబడిన ఒక కథలాగా ఉంది మరియు దేవుడు తన యొక్క స్వరూపాన్ని నిత్యమైన ఆత్మగా, కేవలం దేవుని యొక్క ఆలోచనల ద్వారా మార్చుకుంటున్నారు, పలుకబడిన వాక్యం ద్వారా శారీరకంగా ఆయన యొక్క ఆలోచనలను తన యొక్క కుటుంబంగా మార్చుకుంటున్నారు. వాళ్ళే యేసుక్రీస్తు యొక్క సహోదరులు మరియు సహోదరీలు మరియు నూతన నిబంధన యొక్క పరిశుద్ధులు.



దేవుడు తనను తాను ఇశ్రాయేలీయులకు ఒక అగ్ని స్తంభములో బయలు పరచుకున్నారు, అక్కడ "తండ్రి"గా ఉన్నారు, ఆ దేవుడే కుమారునిగా, యేసుక్రీస్తుగా రూపాంతరం చెందారు మరియు చివరగా, ఆ శరీరం యొక్క మరణం ద్వారా ఆయన ఆ సంఘమును శుద్ధీకరించి అందులో నివసించాడు. ఆ దేవుడే "తన ప్రజలపై ఉన్న దేవుడు", "తన ప్రజలతో ఉన్న దేవుడు" మరియు తన ప్రజల్లో ఉన్న దేవుడు. అదే దేవుడు (ఆ ఒక్క దేవుడు) ప్రతీసారి ఆ ఒక్కదేవుడే....

యేషయా 9:6 మరియు మత్తయి 28:19, ఈరెండు ఒకదానికొకటి సంబంధం ఉన్నది. ముగ్గురు దేవుళ్ళు కారు. ఇవి దేవుడు పనిచేసిన ముఖ్యమైన మూడు కార్యాలయాలు. ఆయనే ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు "ఆమెన్".

ఇప్పుడు సెవెన్త్ డే అడ్వెంటిస్ట్ మరియు ఇతర సంఘం వారు పరిశుద్ధ దినమును (SABBATH) "విశ్రాంతి దినం"గా చేస్తున్నారు. కాని దేవుని పరిశుద్ధ గ్రంథం ఏం చెపుతుంది అంటే, పరిశుద్ధ దినమును మనం దేవుడు ఏర్పాటు చేసిన "స్థలం". ఒక్క "స్థలం"లోనే చూస్తున్నాము, ఎక్కడంటే ఇశ్రాయేలు, పాలస్తీనాలో పరిశుద్ధ దినమును ఆచరిస్తున్నట్టుగా గ్రహిస్తున్నాము.

అపోస్తలుల కార్యములు 7:44-49 - "అతడు చూచిన మాదిరి చొప్పున దాని చేయవలెనని మోషేతో చెప్పినవాడు ఆజ్ఞాపించిన ప్రకారము సాక్ష్యపు గుడారము అరణ్యములో మన పితరుల యొద్ద ఉండెను. మన పితరులు తమ పెద్దల చేత దానిని తీసికొనిన వారై, దేవుడు తమ యెదుటనుండి వెళ్ళగొట్టిన జనములను వారు స్వాధీనకపరచుకొన్నప్పుడు, యెహోషువతో కూడ ఈ దేశములోనికి దానిని తీసికొనివచ్చిరి. అది దావీదు దినముల వరకు ఉండెను. అతడు దేనిని దయపొంది యాకోబు యొక్క దేవుని నివాసస్థలము కట్టగోరెను. అయితే సోలోమోను ఆయన కొరకు మందిరము కట్టించెను. అయినను-

ఆకాశము నా సింహాసనము, భూమి నా పాదపీఠము, మీరు నా కొరకు ఏలాంటి మందిరము కట్టుదురు? నా విశ్రాంతి స్థలమేది? ఇవ్వన్నియు నా హస్తకృతములు కావా? అని ప్రభువు చెప్పుచున్నాడు. అని ప్రవక్త పలికి ప్రకారము సర్వోన్నతుడు హస్తకృతాలయములలో నివసింపడు.

దేవుని సన్నిధి తన గుడారమునందు సంచరిస్తుంది మరియు కృపా సింహాసనముపైన ప్రత్యక్షమవుతారు. అప్పుడు మేఘము ప్రత్యక్షపు గుడారమును కమ్మగా యెహోను తేజస్సు మందిరమును నింపెను. ఆ మేఘము మందిరము మీద నిలుచుట చేత మందిరము యెహోవా తేజస్సుతో నిండెను గనుక మోషే ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్ళలేకుండెను. (నిర్గమ కాండం 40:34-35)

మన మారని దేవుడు నిరంతరంగా అవే గురుతులు సొలొమోను రాజు నిర్మించిన మందిరంలో ప్రదర్శించారు. (1రాజులు 8:10-11) మరియు చివరగా యేసుక్రీస్తు యొర్ధాను నదిలో బాప్తీస్మము తీసుకోవడం కూడా ఒక గురుతు అయి ఉన్నది. (లూకా 3:23)

హెబ్రీయులు 10:5-6 ‘‘కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు. “బలియు అర్పణము నీవు కోరలేదు గాని నాకొక శరీరమును అమర్చితివి”.

దేవుడు మన యెడల విధేయతను కోరుతున్నారు, కాని బలిని కాదు. ఆయన ఎప్పుడు మేకలు మరియు ఎడ్లు బలిగా కావాలని కోరలేదు.

యేసుక్రీస్తే మనకొరకు రక్తమును కార్చి మనకు రక్తసంబంధీయైన విమోచకునిగా మారారు.

దేవుని పరిశుద్ధ దినము యొక్క స్థానం ఏది?

దేవుడు ఒక శరీరంలో గుడారాన్ని ఏర్పర్చుకున్నారు, అదే క్రీస్తు యొక్క వధువై ఉన్నది (1కొరంథి 3:16-17)



మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరు ఎరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది. మీరు ఆ ఆలయమై యున్నారు”.

ఎవ్వరూ మరియు ఏదియూ దేవుని పరిశుద్ధతను సమీపించలేదు. ఆఖరికి కెరూబిమ్ లేదా దేవుని దూతలు కూడా తమయొక్క ముఖములను మరియు తమ పాదములను ఆయన గౌరవార్ధంగా మరియు మర్యాద పూర్వకంగా కప్పుకునేవారు. ఎప్పుడైతే దేవుడు మోషేను దర్శించాడో, ఏ ఒక్క జంతువైనను ఆ పర్వతమును తాకిన యెడల, అవి చనిపోతాయి. తర్వాత దేవుడు మనుష్యరూపాన్ని ధరించి మరియు యేసుక్రీస్తు రూపంలో మన మధ్య సంచరించాడు. ఆయన కుమారుడు, ఆయన యొక్క సృష్టి, మనకోసం ఆయన సిలువలో మనకు బదులుగా బలియైన తర్వాత, ఆయన ఆత్మను మనమీదికి పంపించడం ద్వారా, మన బంధకాలనుంచి విడుదల పొంది, లోక ఆశలనుంచి తప్పించబడి మరియు మన తండ్రి, మన ఆత్మను దేవుని ఆత్మ చేత ఏకమౌతుంది. ఈ విధంగా మనం దేవుడు సంచరించే స్థలంగా మరియు మనలో నివసించే స్థలంగా ఉంటాం.

ఒకవేళ పెంతెకోస్తు వారు నూతన జన్మ లేక కొత్తగా జన్మించుట గురించి మొదటి రుజువు కొరకు చూస్తున్నారు కావొచ్చు, కాని వాటి గురించి అపోస్తలుల కార్యములు 2:1; మరియు 3లో పెంతెకోస్తు పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూడియుండిరి మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి ఒక్కొక్కని మీద వ్రాలగా – అందరూ పరిశుద్ధాత్మతో నిండినవారై, ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించబడిన కొలది అన్యభాషలలో మాటలాడసాగిరి. ఎప్పుడైతే మన మారని దేవుడు అనేక అవయవములు కలిగిన క్రీస్తు యొక్క వధువును స్థాపించాడో లేక మొదలుపెట్టాడో, అప్పుడు ఆయన అవే గురుతులను చూసి గుర్తించారు, దీనిద్వారా ఆయన యొక్క పాత గుడారాన్ని

గుర్తించారు.

“బలి అర్పణము నీవు కోరలేదు గాని, నాకొక శరీరమును అమర్చితివి”. ఆ శరీరమే ఇప్పుడు దేవుని పిల్లలుగా లేక గుంపుగా ఉన్నారు. యేసుక్రీస్తు మరియు కొత్త నిబంధన పరిశుద్ధులు (రోమా 12:1-2). “కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి”.

ఆ శరీరములో మీరు ఉన్నప్పుడు, మీ దినమునకు ఇవ్వబడిన వాక్యంలో ఒకే మనస్సుతో మరియు ఒకే స్థలంలో ఉండుట, నేను నా తండ్రియందును, మీరు నాయందును, నేను మీ యందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు (యోహాను 14:20) అది మీ “విశ్రాంతి” లేక “సబ్బాత్” అయి ఉన్నది.

ఇప్పుడు సంఘం ఆయన యొక్క పరిచర్యను ముందుకు తీసుకొని వెళ్లుతుంది. ఇంకా ఆయన యొక్క స్థానాన్ని కూడా తీసుకుంటుంది. “నాయందు విశ్వాసముంచువాడు, నేను చేసిన కార్యముల కంటే ఇంకా గొప్పని చేయును”. మరియు ఇంకా కొంతకాలమైన తరువాత ఈ లోకం నన్ను ఎంతమాత్రం చూడదు; కాని మీరు నన్ను చూచెదరు. ఎందుకంటే నేను జీవించి ఉందును కాబట్టి మీరును జీవించెదరు. సమస్తమును దేవుని వలననైనవి. ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధాన పరిచర్యను మాకు అనుగ్రహించెను (2కొరింథి 5:18-21; కొలస్సి 1:24).

దేవుడు ఒక మానవుని స్వరూపమందు నివసిస్తాడు.

మనయొక్క జీవితాలను ఆయనకు సంపూర్ణంగా సమర్పించుకొన్నప్పుడు,



ఆయన తన యొక్క మహిమను మనకు దయచేస్తాడు. అదే మనము దేవునికి చేసే పరిపూర్య ఆరాధన, దీనిద్వారా మన శరీరాలు, వాక్యపు శరీరంగా మార్చబడి, మరియు మనము విశ్వాసంతో వ్రాయబడిన లేఖగా ఉంటాము. “అదే క్రీస్తు మనలో ఉండుట, ఆయన యొక్క మహిమ”.

మతవిశ్వాసులు జీవములేని విగ్రహాలను ఆరాధిస్తారు. ఆ విగ్రహాలు చూడడానికి సరిగ్గా దయ్యపు ఆత్మల్లాగా కనిపించి, ఈ దయ్యపు ఆత్మలే చిత్రకారుడు లేక శిల్పకారునికి, తన ఆలోచనల ద్వారా విగ్రహాలు తయారు చేయించి వాటిని ఆరాధించేలా చేస్తాయి. క్రైస్తవులు దేవుని స్వరూపమందు, సజీవమైన దేవుని యందు సజీవమైన ప్రతిరూపాల్లాగా ఉన్నారు. మానవుడు దేవుని యొక్క స్వభావము లేక ఆయన యొక్క గుణలక్షణములు చూపెట్టడానికే సృష్టించబడ్డాడు మరియు దీనిద్వారా ఆయన తనను తాను మహిమ పరచబడతారు మరియు దేవుడు ఎప్పుడు తనను తాను మనుష్యుల్లో ఆత్మ ద్వారా బయలుపరచబడ్డారు. ఛాయలను మరియు రకాలను తీసుకోండి, ఒక విమోచకుడు జన్మించాడు, మోషే నలుబది దినములు ఆ కొండపై ఉండి, దేవుని ఆజ్ఞలతో తిరిగి వచ్చాడు, ఇశ్రాయేలీయుల కొరకు పది ఆజ్ఞలు తీసుకువచ్చాడు, మరియు మోషే ఇశ్రాయేలీయులను విమోచించుటకు జన్మించాడు (మత్తయి 5:7 “వ్యభిచారము చేయవద్దని మోషే మనకు చెప్పాడు, కాని నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడు అగును”.

ఇంకొక వ్యక్తి క్రీస్తుకు మాదిరిగా లేక ఛాయగా ఉన్నాడు, ఆయనే “యోసేపు”. అతను ఒక ఆత్మీయ వ్యక్తిగా ఉండి, అతను కలలకు అర్థం కూడా చెప్పేవాడు మరియు దర్శనములు కూడా చూసేవాడు. ఇవి చేయడం ద్వారా అతని సొంత సహోదరులు అతన్ని బాగా ద్వేషించేవారు మరియు ఒకరోజు అతన్ని బాగా కొట్టి, ఒక గుంతలో పడేసారు, అదేవిధంగా అతను చనిపోయాడనుకొని అనుకున్నారు. మరియు యోసుపును ముప్పై వెండి

నాణెములకు అమ్మేసారు. కాని అక్కడ నుంచి అతను వచ్చి ఫరో రాజుకు కుడిప్రక్కన కూర్చున్నాడు మరియు ఏ వ్యక్తి కూడా యోసేపును కలువకుండా ఫరోను కలువలేకపోయేవారు. యోసేపు ఎప్పుడైన కోటను వదిలి బయటకు పోయేటప్పుడు ఒక బూర శబ్ధము వచ్చేది మరియు సైనికులు అతనికి ముందుగా వెళ్లేవారు, "మోకాళ్లను వంచండి, యోసేపు వస్తున్నాడు" అని సైనికులు చెప్పేవారు మరియు ఎక్కడివారు అక్కడ ఆగిపోయి అతని ముందు మోకాళ్ళు వంచి ఉండేవారు.

ఒక పరిపూర్ణ రకం ఏ యొక్క వ్యక్తి దేవుని యొద్దకు రాలేడు, కాని కేవలం క్రీస్తు యొక్క సిలువ బలి ద్వారానే రాగలుగుతారు. ఆరవ ముద్ర ద్వారా దేవుడు అన్యులకు తనను తాను బయలుపరచుకున్నాడు. అప్పుడు ఇశ్రాయేలీయులు అప్పుడు న్యాయతీర్పులో ఉంటారు. ఏడుముద్రల యొక్క పని ముగించబడింది, యోసేపుకు సాదృశ్యంగా యేసుక్రీస్తు మనల్ని దర్శించాడు. ఎప్పుడైతే యోసేపు భార్య బయలుపరచబడిందో, ఆమె అన్యురాలుగా ఉంది, యేసుక్రీస్తు కూడా అన్యజనములలో నుండి తన వధువును ఏర్పాటు చేసుకున్నాడు. ఎప్పుడైతే అన్యవధువు సంపూర్ణంగా వాక్యముగా మార్చబడి, ఎత్తబడుతుందో, అప్పుడు మోషే మరియు ఏలీయా యొక్క ఆత్మలను దేవుడు శేషించబడిన 1,44,000మంది ఇశ్రాయేలీయులను రక్షించడానికి దేవుడు ఇశ్రాయేలు దేశానికి ఇద్దరిని పంపిస్తాడు. ఇవ్వన్ని దేవుని వాక్యం నెరవేర్చేనీకి సాదృశ్యంగా ఉన్నాయి. యేసుక్రీస్తు తన శరీరంలో సంపూర్ణత కలిగి ఉన్నాడు. మరియు ఆయన మరణించినప్పుడు గొఱ్ఱెపిల్లగా దీనంగా మరణించాడు. ఆయన మూడవ దినమున తిరిగి లేచినప్పుడు సింహంలాగా గర్జించుకుంటూ తిరిగి లేచాడు. ఆయన ఇప్పుడు "యూదా గోత్రపు సింహం" అయిఉన్నాడు. (రోమ 1:20-21; కీర్తనలు 19:1-4)

రోమా 1:20-21 "ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్య శక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు. మరియు



వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి". కీర్తనలు 19:1-14

"ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నది అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది పగటికి పగలు బోధచేయుచున్నది రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాషలేదు, మాటలు లేవు వాటి స్వరము వినబడదు వాటి కొలనూలు భూమియందంతట వ్యాపించియున్నది. లోక దిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలు వెళ్ళుచున్నవి. వాటిలో ఆయన సూర్యునికి గుడారము వేసెను".

యోబు మనకు మొదటి బైబిల్ గురించి చెప్పాడు. ఇప్పుడు మనం చూస్తున్న ప్రతి రాశి, దేవుని బైబిల్ గ్రంథంలో గోత్రాలుగా ఉన్నాయి. బైబిల్ గ్రంథం లేనప్పుడు, దేవుడు ఈ రాశుల ద్వారా పనిచేస్తాడు. దేవుడు ఆయన గుడారంలో నివసించాడు. యేసుక్రీస్తు యూదా గోత్రపు సింహంగా మరణాన్ని పాతాళాన్ని జయించి సాతాను క్రియలను భూమి మీద బంధించాడు. అప్పుడు దేవుడు తన ప్రజలతో ఆయన గుడారములో బంధించాడు. అప్పుడు దేవుడు తన ప్రజలతో ఆయన గుడారములో జీవిస్తాడు. అప్పుడు మనం సదాకాలం దేవునితో నిత్యజీవంలో ఉంటాము.

కన్యరాశి (ఆగస్ట్ 23 నుండి సెప్టెంబర్ 22) తొమ్మిది నెలల కాలవ్యవధి, అదేకాలంలో మరియు యేసుక్రీస్తును మరియు గర్భం ధరించింది. మేషరాశి (మార్చ్ 21 నుండి ఏప్రిల్ 20) యేసుక్రీస్తు ఏప్రిల్ మాసంలో జన్మించారు. ఆయనతో కూడా చిన్న గొఱ్ఱెపిల్లలు కూడా జన్మించాయి. యేసుక్రీస్తు డిసెంబర్ మాసంలో జన్మించలేదు. పెంతెకోస్తు కాలము నుండి దేవుడు తన ప్రజల యొక్క వాగ్ధానాన్ని తొలగించి, అన్య జనులలోనుండి తన వధువను ఏర్పాటు చేసుకున్నాడు. ఇప్పుడు మనం కృపాకాలంలో జీవిస్తున్నాము (ఎఫేసి 2:14-22)

సింహరాశి (జులై 24 నుండి ఆగస్ట్ 23) యేసుక్రీస్తు యూదా గోత్రపు

సింహంగా ఉన్నాడు. ఇది మళ్లీ తిరిగి కన్యరాశి దగ్గరకు వస్తుంది. ఇదే క్రీస్తు చేత ఎన్నుకొనబడిన 1,44,000మంది ఇశ్రాయేలీయులై ఉన్నారు, మరియు ఆయన శరీరధారిగా తిరిగి రాజుగా రాబోతున్నాడు.

పరలోకరాజ్యములో ఆయన ఒక ఒప్పందం చేసుకున్నారు. హెబ్రీ, అరబిక్, సిరియా భాషలలో సింహరాశి అనగా ముక్కలుగా చీల్చుట.
(యేషయ 61:2; యోహాను 5:27; ప్రకటన 5:5)

యూదా గురించి ముందే ప్రవక్తలు చెప్పారు. యూదా నీ సహోదరులు నిన్ను స్తుతించెదరు. నీ చెయ్యి, నీ శత్రువుల మెడ మీద ఉండును. నీ తండ్రి కుమారులు నీ ఎదుట సాగిలపడుదురు. యూదా కొదమ సింహము నా కుమారుడా నీవు పట్టిన దాని తినివచ్చితివి. సింహమువలెను గర్జించు ఆడు సింహము వలెను అతడు కాళ్ళు ముడుచుకొని పండుకొనెను. అతని లేపువాడెవడు? (ఆదికాండం 49:8-9).

బిలాము, ఈ విధంగా ప్రవచించాడు -

దేవుడు ఐగుప్తులో నుండి అతని రప్పించెను. గురుపోతు వేగము వంటి వేగము అతనికి కలదు. అతడు తన శత్రువులైన జనులను భక్షించును వారి ఎముకలను విరుచును. తన బాణములతో వారిని గుచ్చును. సింహము వలెను ఆడు సింహము వలెను అతడు క్రుంగి పండుకొనెను.

అతనిని లేపువాడెవడు?

నిన్ను దీవించువాడు దీవింపబడును

నిన్ను శపించువాడు శపింపబడును (సంఖ్యాకాండం 24:8-9)

ప్రవక్త అయిన ఆమోసు కూడా అదే విధమైన సాక్షమును కలిగి ఉన్నాడు.

"ఎర దొరకక సింహము అడవిలో గర్జించునా? ఏమియూ, పట్టుకొనకుండనే కొదమ సింహము గుహలో నుండి బొబ్బ పెట్టునా? భూమి మీద ఒకడును ఎరపెట్టకుండ పక్షి ఉరిలో చిక్కుపడునా? ఏమియు పట్టుబడకుండ



ఉరిపెట్టువాడు. వదలి లేచునా? పట్టణమందు బాకానాదము వినబడగా జనులకు భయము పుట్టకుండునా? యెహోవా చేయనిది పట్టణములో ఉపద్రవము కలుగునా? తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియూ చేయడు. సింహము గర్జించెను. భయపడనివాడెవడు? ప్రభువైన యెహోవా ఆజ్ఞ ఇచ్చియున్నాడు. ప్రవచింపకుండు వాడెవడు? (ఆమోసు 3:4-8).

ఆత్మ మనకు ఇక్కడ ఏమని చెప్పుతున్నాడంటే ఎప్పుడైతే "యూదా గోత్రపు సింహం" ముక్కలుగా చీల్చివేయడానికి లేచియున్నాడో, అప్పుడు (యేషయా 42:13) "యెహోవా శూరునివలె బయలుదేరును. యోధుని వలె ఆయన తన ఆసక్తి రేపుకొనును. ఆయన హుంకరించుచు తన శత్రువులను ఎదిరించుచు వారి ఎదుట తన పరాక్రమము కనుపరచుకొనును".

(కీర్తనలు 50:22) "దేవునిని మరచువారలారా, దీని యోచించుకొనుడి, లేనియెడల నేను మిమ్మును చీల్చివేయుదును, తప్పించు వాడెవడును లేకపోవును".

దీని భావం ఏమిటంటే, ప్రకటన గ్రంథం వ్రాసిన యోహాను, ఆయన తన గ్రంథంలో క్రీస్తు యొక్క అంత్యకాల వధువు గురించి తెలియపరచుచున్నారు లేక చూపిస్తున్నారు. మరియు పెద్దలు ఈ విధంగా చెప్పుతున్నారు. "యూదా గోత్రపు సింహం మహాశక్తివంతుడై ఉన్నాడు". దీనిని బట్టి "ఆయన వధింపబడిన గొఱ్ఱెపిల్ల, శకి‌్తయు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి". (ప్రకటన 5:12)

దేవుడు ఎప్పుడైతే ఈ పరలోక సంబంధమైన వస్తువులను సృష్టించారో, అవన్నింటిని, ఆకాశంలో లేక పరలోకంలో వాటిని పెట్టియున్నారు. అప్పుడు ఆయన ఇలా అన్నారు.

(ఆదికాండం 1:14) "దేవుడు - పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశ

విశాలమందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండు గాకనియు చెప్పెను". వీటిద్వారా దేవుడు మనకు ఏమి తెలియపరుస్తున్నారంటే, పరలోకంలో కేవలం రాబోవు సంగతులను మాత్రమే కాక, పరలోకంలో లేక ఆకాశంలో ఉన్నటువంటి సూర్యుడు, చంద్రుడు మరియు తారల యొక్క కదలికల గురించి కూడా మనకు ఆయన బయలుపరచుతున్నాడు.


దేవుని పరలోకపు పరిశుద్ధ గ్రంథం యొక్క పరిపూర్ణత మనం చూపాలంటే, వాటిని మనం సూర్యుడు మరియు చంద్రుడు యొక్క కదలికల ద్వారా మనం కమనించవచ్చు, ఇవి ఏ విధంగా అమర్చబడి ఉన్నాయంటే, అవి ఏ స్థానం నుంచి మొదలు పెట్టామో, మళ్ళీ అవి తిరిగి అదే స్థానాన్ని చేరతాయి. అదేవిధంగా భూమి కూడా అదే స్థానానికి తిరిగి వస్తుంది. కాని వాటిలో ఎంతో కొంత మార్పులు ఉంటాయి.

పూర్వకాలపు చరిత్రను మనము చూస్తే, పరలోకమును గురించిన ప్రత్యక్షత లేక వాక్యమును గురించిన ప్రత్యక్షత, ఇవి రెండు ఒక్కటేలా ఉన్నాయి. ఈ విధంగా దేవుని యొక్క ప్రవచనాలు నెరవేరుతున్నాయి. ఆకాశంలో ఉండే తారల గురించి, దేవునికి సంబంధించిన ఎందరో వ్యక్తులు ఎన్నో పుస్తకాలు రచించారు. [SEISS, BULLINGER AND CHAMBERS] అనే వ్యక్తులు రచించారు. కాని, వీళ్లు ఎవ్వరూ ప్రవక్తలు కారు మరియు దేవుడు మన కోసం మనకాలంలో పరిశుద్ధ గ్రంథం గురించి సరియైన అనువాదం లేక వాక్యాన్ని ఉన్నది ఉన్నట్టుగా చెప్పే ప్రవక్తలను మన కాలంలో పంపించారు, మరియు ఈ ప్రవక్తలు ఇచ్చినటువంటి వర్తమానములను మనము చదవడం ద్వారా మనకు దేవుని యొక్క దీవెనలు, ఆశీర్వాదములు వస్తాయి.

★ దేవుని యొక్క రెండవ పరిశుద్ధ గ్రంథం బండలో వ్రాయబడింది.



అది హానోకు ద్వారా, జలప్రళయమునకు ముందు నిర్మించబడిన మహాగొప్ప పిరమిడ్.




## పరిపూర్ణ మానవుని యొక్క స్వరూపం

ఎఫేసి 2:20; 1కొరింథి 3:11-13, 2పేతురు 1:1-8;
అపోస్తలుల కార్యములు 7:44-49, హెబ్రి 10:5;
హెబ్రి 11:32-40; మత్తయి 5:48, ఎఫేసి 4:11-15

ఒకవేళ మనం దేవుని యొక్క జ్ఞానమును కలిగి ఉంటే, దీనిద్వారా దేవునియొక్క ప్రణాళికలను ముందుగా తెసుకుంటే, సాతాను మనల్ని ఎంత మోసపరచాలని ప్రయత్నించిన, మనం వాని ద్వారా మోసపరచడం. సంపూర్ణ మానవుని యొక్క సంపూర్ణతలో తొమ్మిది ఆత్మ ఫలములు దేవుని వాక్యం ద్వారా మరియు ఆత్మద్వారా మరియు పరిశుద్ధాత్మ గురుతు ద్వారా క్రీస్తు ఆయా కాలములలో పనిచేసినారు. దేవుని వాక్యపు ప్రత్యక్షత ద్వారా తన యొక్క వధువుకు దేవుడు పరిపూర్ణమైన వాక్యము ద్వారా సిద్ధపరుస్తున్నారు, దేవుని రాకలో ఎత్తబడనీకి సిద్ధపరచబడుతున్నాం. కలువరిలో దేవుడు తన సంఘమును స్థాపించి, క్రీస్తు

మనల్ని తన గాయముల ద్వారా, రక్తం ద్వారా మనకు విమోచన అనుగ్రహించాడు. "దేవుని యొక్క మూడవ మరియు చివరి పరిశుద్ధ గ్రంథం, ఇప్పుడు ప్రస్తుత కాలములో మనం చదివే పరిశుద్ధ గ్రంథమే".

మనము ఏకాత్మ కలిగి ఉండడం ద్వారా క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన వారము. తిరిగి జన్మించడం ద్వారా సంపూర్ణ విశ్వాసం పొందుకుంటాం, తిరిగి జన్మించకపోవడం ద్వారా దేవుని వాక్య ప్రత్యక్షత పొందుకోలేం.

(యోహాను 3:3) యేసు చెప్పెను - ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని, అతడు పరిశుద్ధ గ్రంథాన్ని అర్థం చేసుకోలేడు. మరియు విశ్వాసం లేకపోతే, దేవున్ని మనం ఎంతమాత్రం సంతృప్తి పరచలేం.

సజీవమైన దేవుని యొక్క మందిరం, యేసుక్రీస్తు మీద ఉన్న విశ్వాసం అనే పునాది మీద కట్టబడియున్నది. (1కొరింథి 3:11-13) అయితే ఇవి "అపోస్తలులు మరియు ప్రవక్తల యొక్క సిద్ధాంతాలు". (ఎఫేసి 2:20) అప్పుడు మనం క్రీస్తు నందు నూతన సృష్టిగా ఉండటాన్ని సూచిస్తుంది. ఎప్పుడైతే పునాది వేయబడుతుందో, మనం క్రీస్తులో నూతనంగా జన్మించినవారం అవుతాం, మరియు మనం ఆయొక్క గురుతులో దినదినం అభివృద్ధి చెందుతాం, అదే క్రీస్తు యొక్క జీవం అయి ఉన్నది.

మనం మన విశ్వాసమునకు సద్గుణం చేర్చవలెను. పరిశుద్ధ గ్రంథంలో, ఈ విధంగా ఉండి, "ఆయనలోనుంచి సద్గుణం బయటికి వచ్చి తన జనులలోకి వెళ్లింది". సద్గుణమే బలం అయి ఉన్నది. ఎప్పటివరకైతే మనం మన విశ్వాసంతో బలంగా ఉండమో, అప్పటి వరకు మనం బలహీనులమే.

ఒకవేళ మనం ఆత్మలో ఒకరోజు ఎక్కువగా ఉండడం మరియు రెండవరోజు తక్కువగా ఉండడం మరియు నిలుకడగా ఉండకపోవడం, మరియు దేవుని వాక్యంలో బలంగా ఉండలేకపోతే, మనలో సద్గుణం లేదనుకోవాలి. మనం ఇతరులను స్వస్థపరచుటకు మనకు ఉన్న శక్తిని వాళ్ళకు ఇచ్చేముందు



మరియు ప్రార్థనలకు జవాబు, మరియు రక్షణ లేక ఎత్తబడుట, ఇవన్ని చేసే ముందు మనజీవితంలో జయించే శక్తి ఉండాలి.

మరియు మీరు సద్గుణమును కలిగి ఉన్నప్పుడు, దానిని మీయొక్క విశ్వాసముతో కలపండి. అప్పుడు మీరు గుణలక్షణములలో అభివృద్ధి చెందుతారు. మరియు అది మీకు ఒక బహుమానం కాదు కాని, అది మీయొక్క విజయము. తర్వాత మీ జ్ఞానాన్ని దేవుని వాక్యంతో కలిపి ఏది సత్యమో, ఏది అబద్ధమో తెలుసుకొనుడి. పౌలు ఈ విధంగా చెప్పాడు - "ఆత్మ సంబంధి అయినవాడు అన్నింటిని వివేచించును". (1కోరింథి 2:15). యేసు చెప్పెను - "మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియూ తీర్పు తీర్చబడును, మీరు కొలుచుకొలత చొప్పుననే మీకును కొలువబడును". (మత్తయి 7:2) అప్పుడు మనం బయలుపరచబడిన వాక్యం ద్వారానే న్యాయపు తీర్పును తీరుస్తాం, ఆయనే మనుష్యులందరికి న్యాయాధిపతియై ఉన్నాడు, మరియు దేవుడు యేది చేస్తానని చెప్పారో, ఆయన అది చేయుటకు సమర్ధుడు.

అబ్రాహాముకు వంద సంవత్సరాలు మరియు శారాకు తొంబై సంవత్సరాలు. అప్పుడు అబ్రాహాము దేవుడు ఇచ్చిన వాగ్దానమును బట్టి, ఆయన అవిశ్వాసంగా నడువలేదు. విశ్వాసం అనేది అక్కడ సంపూర్ణంగా ఉన్నది. దేవుడు, శారా ద్వారా అబ్రాహాముకు ఒక కుమారున్ని ఇస్తానని వాగ్దానం చేసారు, మరియు దేవుడు, ఆయన వాగ్దానం చేసింది నెరవేర్చుతారు అని అబ్రాహాము నమ్మాడు. ఎప్పుడైతే దేవుడు అబ్రాహామును తన ఏకైక కుమారున్ని బలిగా ఇవ్వమన్నాడో, అప్పుడు అబ్రాహాముకు తెలుసు, దేవుడు ఇస్సాకుకు బదులుగా బలికి వేరే ఒక బలిని సిద్ధపరచియున్నాడు అని ఆయనకు తెలుసు, ఎందుకంటే దేవుడు కేవలం ఇస్సాకు ద్వారానే ఒక గొప్ప జనాంగం రాబోతుందని దేవుడు వాగ్దానం ఇచ్చియున్నాడు.

మీరు అపోస్తలుల కార్యములు 2:38 చదివినట్లయితే, అందులో మనం అందరం యేసుక్రీస్తు నామంలో బాప్తీస్మం పొందాలని వ్రాయబడింది మరియు

మత్తయి 28:19లో, మీరు తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములో అని వ్రాయబడింది మరియు మీరు పరిశుద్ధ గ్రంథం అనగా ఏమి మీకు తెలియదు, మరియు మీకు ఏమి కలపాలో కూడా జ్ఞానం లేదు.


కాని ఎప్పుడైతే ఇవ్వన్నింటిని మీరు చూసి మరియు వీటిని నమ్మి ఆచరిస్తారో, అప్పుడు మీరు క్రీస్తులో పరిపూర్ణంగా ఎదిగినవారు అవుతారు.

దేవుడు విధించిన న్యాయవిధులలో నుంచి ఎన్నోసార్లు మనం తప్పిపోయాం మరియు దానికి దేవుడు వాటిని గురించి మనల్ని శిక్షించారు, ఇలా ఎన్నోసార్లు జరుగవచ్చు.

పరిశుద్ధాత్మ జ్ఞానం ప్రతిసారి "ఆమెన్" అని దేవుని ప్రతి వాక్యమునకు చెప్పుతారు. ఒకవేళ, మీకు దేవుని వాక్యం అర్థం కాకపోతే, కూర్చొని ప్రార్థన పూర్వకంగా చదవాలి. తండ్రియొక్క వాక్యం ద్వారా, యేసు ప్రతి యొక్క దయ్యములను ఓడించారు. కాని, దీనికి మీకు ఒక సంవత్సరం పట్టొచ్చు. అయినా కాని దేవుడు మీకు అన్నింటిని అనగా ఆదికాండం నుంచి ప్రకటన గ్రంథం వరకు అన్నింటిని బయలుపరుచుతారు. పరిశుద్ధాత్మ జ్ఞానాన్ని మనం కలిపిన తర్వాత, మనం ఆశానిగ్రహం అనేదాన్ని తీసుకుందాం, అది మన బలహీనతల యందు జయించే శక్తిని ఇస్తుంది. మన నాలుకను మరియు మన క్రియలను ఆశానిగ్రహం ఎంతో అదుపు తప్పకుండా చేస్తుంది. మన చెడు ఆశల్ని చెడు పనుల్ని అన్నింటిని చెయ్యనివ్వకుండా చేస్తుంది.

పరిశుద్ధ మార్టిన్, అతను పెర్గమ సంఘకాలానికి చెందిన దూత, అతని యొక్క పరిచ్యలను బట్టి గొప్ప సాక్షములను కలిగిఉన్నారు. మరియు అతని పరిచర్య "ఎప్పుడూ ఒకే మాదిరిగా మరియు అదేవిధానాన్ని కలిగిఉన్నాడు". అతను ఎప్పుడు దుఃఖంతో కనిపించలేదు, మరియు అతను ఎప్పుడు బాధగా





2 పేతురు 3:4 "ఆయన రాకడను గూర్చిన వాగ్దానము ఏమాయెను? పితరులు నిద్రించిన మొదలుకొని సమస్తము సృష్టి ఆరంభంయున్నట్లే నిలచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలుసుకొనవలెను.".

యెహెజ్కేలు 12:2 నరపుత్రుడా తిరుగుబాటు చేయువారి మధ్య నీవు నివసించుచున్నావు; వారు ద్రోహులైయుండి, చూచుకన్నులు కలిగియుండి, చూడక ఉన్నారు, విను చెవులు కలిగిఉండి వినకయున్నారు. 1సమూయేలు 15:23; రోమా 11:25; ప్రకటన 3:17-20; దానియేలు 12:10; ప్రకటన 22:11.

మనము ఒకరితో ఒకరము సహనము కలిగిఉండాలి. యెషయా 28:13 నత్తి వారి పెదవుల చేతను అన్యభాషతోను, ఈ జనులతో మాటలాడుచున్నాడు.

నీవు ఎప్పుడైతే దేవున్ని చూసే విశ్వాసాన్ని కలిగిఉన్నావో, అప్పుడు దేవుడు తన వాక్యము ద్వారా నీకొక వాగ్దానం ఇస్తాడు. అప్పుడు నీ విశ్వాసానికి నిరీక్షణ జోడించుము. ఎల్లప్పుడు నీవు ఆయననే ముందర ఉంచుము. మనుష్యులను నమ్మకుము, ఎల్లప్పుడు ఆయన వాక్యమందే విశ్వాసముంచుము.

మత్తయి 5:48 "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు".


మనం పరివర్తన ద్వారా సంపూర్ణంలోనికి అభివృద్ధి చెందగలుగుతాం (ఎఫెసి 4:11-14) "మనమందరము విశ్వాసవిషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులను గాను కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులను గాను నియమించెను. అందువలన మనమికమీదట పసిపిల్లలమైయుండి, మనుష్యుల మాయోపాయముల చేత వంచనతోను, తప్పుడు మార్గమునకు లాగు కుయుక్తితోను గాలికి కొట్టుకొని

పోవునట్లు కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొని పోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక ఉందుము".

మనం యేసుక్రీస్తులాగా ఉండాలి. ఖచ్చితంగా ఆయనతో ఒప్పందం చేసుకోవాలి. పరలోక తండ్రి చిత్తాన్ని మాత్రమే నెరవేర్చాలి. యేసుక్రీస్తు ఈ లోకంలో తండ్రి చిత్తాన్ని అనగా సంపూర్ణ దేవుని వాక్యాన్ని తన శరీరమందు నెరవేర్చడానికి వచ్చాడు. మనము దేవుని మనస్సును మార్చడానికి ప్రయత్నించవద్దు కాని, మనమే క్రీస్తుయేసు కలిగిన మనస్సును కలిగి ఉండాలి, అదే పరలోకపు తండ్రి చిత్తము.

పరిపూర్ణ మానవుని యొక్క సంపూర్ణత యొక్క పిరమిడ్ ఆకారంలో ఏడు పరిమాణాలు ద్వారా కట్టబడడమే నిజమైన ప్రేమ.

పరిశుద్ధాత్మ యొక్క నీడ, అంత్యకాలములో విశ్వాస ఐక్యతలోనికి నడిపిస్తుంది. మనము చిన్న పిల్లలాగా ప్రవర్తించకుండా, ప్రతీ మానవ కల్పిత సిద్ధాంతాలను ఖండిస్తూ కేవలము నిజమైన సత్యప్రేమను బోధించాలి.(ఎఫెసి 4:14,15)




## పరిపూర్ణ మానవుని యొక్క స్వరూపం

ఎఫేసి 2:20; 1కొరింథి 3:11-13, 2పేతురు 1:1-8; అపోస్తలుల కార్యములు 7:44-49, హెబ్రి 10:5; హెబ్రి 11:32-40; మత్తయి 5:48, ఎఫేసి 4:11-15



ఈ యొక్క పిరమిడ్ ఆకారం, వ్యక్తిగత క్రైస్తవుల గురించి కాదు గాని, క్రీస్తు యొక్క ఎదుగుదల గురించి, ఈ కాలంలో దేవుని కుమారుల ప్రత్యక్షత గురించి, తర్వాత శరీర మార్పును గురించి బోధిస్తుంది (1కొరింధి 12:1-3) మరియు సహోదరులారా, ఆత్మ సంబంధమైన వరములను గూర్చి మీకు తెలియకుండుట నాకిష్టము లేదు. మీరు అన్యజనులైయున్నప్పుడు మూగ విగ్రహములను ఆరాధించుటకు ఎటుపడిన అటు నడిపింపబడితిరని మీకు తెలియును. ఇందుచేత దేవుని ఆత్మ వలన మాటలాడువాడెవడును యేసు శాపగ్రస్తుడని చెప్పడనియు, పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడును యేసు ప్రభువని చెప్పలేడనియు నేను మీకు తెలియజేయుచున్నాను.

యేషయా 59:19 "పడమటి దిక్కుననున్న వారు యెహోవా నామమునకు భయపడుదురు, సూర్యోదయ దిక్కుననున్నవారు, ఆయన మహిమకు భయపడుదురు, యెహోవా పుట్టించు గాలికి కొట్టుకొనిపోవు ప్రవాహజలము వలె ఆయన వచ్చును". మూలరాయి, దేనికి సాదృశ్యమనగా, క్రీస్తు సంపూర్ణ వాక్యాన్ని ఆయన యొక్క అంత్యకాల వధువు యొక్క స్థానాన్ని పూర్తించనీకి ఏడు సంఘ కాలములు, ఏడు మద్రలు బయలుపరచబడ్డాయి. 1963లో ఏడు ముద్రలు ప్రత్యక్షపరచబడ్డాయి, కలువరిలో దేవుడు తన వధువను విమోచించాడు, ఇప్పుడు మనం చివరి గొఱ్ఱెపిల్లకు వర్తమానం తెలియపరచబడాలని నిరీక్షిస్తున్నాము".

యేసుక్రీస్తు మధ్యవర్తియై ఉన్నాడు. పెంతెకోస్తు పండుగ దినం ఆరంభం నుండి ఏర్పర్చబడిన చివరి పరిశుద్ధుల వరకు క్రీస్తు మధ్యవర్తియై ఉన్నాడు. ఆయన ఇప్పుడు మనకు న్యాయవాదియై ఉన్నాడు (యోహాను 5:25-27).

ప్రతి దూత చివరి కాలంలో దర్శిస్తుంది, ఈ కాలానికి ఇవ్వబడిన ఏడవ దూత విలియం మారియన్ బ్రెన్‌హాం గారి ద్వారా ఏలియా ఆత్మ అతని మీద నిలిచింది. అతడు ఏడుముద్రల యొక్క రహస్యాలను బయలుపరచాడు. బుద్ధిలేని కన్యకలను రోమ్ నుండి వాటి యొక్క కుమార్తెలను కూడా క్రీస్తు బాప్తీస్మములోనికి

మూలరాయి యొద్దకు ఏడవదూత నడిపించాడు.

ఇశ్రాయేలీయులను బంగారు దూడను ఆరాధించినప్పుడు, దేవుడు తన గుడారమునందు సంచరించాడు. ఆయన ఇశ్రాయేలీయులను నాశనం చేద్దాం అనిఅనుకున్నాడు. దేవుడు మోషేప్రవక్త ద్వారా దేశాన్ని నిర్మించాలని అనుకున్నాడు. దేవుడు తన ప్రజలను విన్నపించుకున్నాడు (ద్వితి 32; 33).

క్రీస్తు తన మధ్యవర్తిత్వం ద్వారా అనేక కార్యాలు పరిపూర్ణం చేసారు. బ్రదర్ బ్రెన్‌హాం గారు నిలువబడి ఏడు సంఘ కాలాలకు మరియు మూలరాయి మధ్యలో ఉన్న ఎడమను పూర్తించారు. దేవుని సంపూర్ణ ఆత్మను కలిగి ఉండి, ఏడు సంఘ కాలాలను, ఏడు ముద్రలను, క్రీస్తు వాక్యం యొక్క సర్వ సంపూర్ణతను బయలుపరచాడు (ప్రకటన 3:20).

ఏలియా, ఎలోహింను పరిచయం చేసాడు, యేసుక్రీస్తు గుడారంలో దేవుని పరిచయం చేసాడు (మలాకి 3:1 "ఇదిగో నాకు ముందుగా మార్గం సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను; మీరు వెదుకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును; ఇదిగో ఆయన వచ్చుచున్నాడని "సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు".

"ఎలోహిం యొక్క రెండవ రాకడకు ముందు ఏలియా ఆత్మ గల బ్రదర్ బ్రెన్‌హాం మార్గం సిద్ధం చేసాడు (మలాకి 4:5-6). ఆయన యొక్క రెండవ రాకడ కేవలం యేసు ఒక మానవునిగా కాక, ఆయన క్రీస్తుగా లేక వాక్యమును మనల్ని ఒక వాక్య శరీరంగా ఏర్పాటు చేసుకొని తన యొక్క సర్వ సంపూర్ణత తన యొక్క వధువులో నిర్మించాడు.

లేవి 23:18-19; 2పేతురు 1:4; ఎఫేసి 4:12-13; హెబ్రి 11:39-40; మత్తయి 5:48.



చూస్తున్నావా, సంఘం ఈ రోజు ఎక్కడ ఉందో? నీ స్థానాన్ని నీవు కనుగొన్నావా? దేవుని వాక్యానుసారంగా జీవించండి, ఎన్ని కష్టాలు, బాధలు, శోధనలు, శ్రమలు, ఎదురైన ఆయన రాకడ గురించి ప్రార్థించి కనిపెట్టి మనం "ఎత్తబడాలి".

★★★★★